“ఫేస్” మారుతోందా?



కాలిఫోర్నియా,తొలివెలుగు: ఫేస్ బుక్ పేరు త్వరలో మారబోతోందని ప్రచారం జరుగుతోంది. ఫేస్‌బుక్ వార్షిక సదస్సు ఈనెల 28న జరగనుంది. ఆరోజే కొత్త పేరు అనౌన్స్ మెంట్ ఉంటుందని అంటున్నారు. ఫేస్ బుక్ కు హొరైజన్ అనే నేమ్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/




# తొలి వెలుగు

గురువారం, 21 అక్టోబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)

## అబద్ధం తెచ్చిన చేటు



**అవినీతి పాలనపై తీవ్ర ప్రజా వ్యతిరేకత!**
**తెలిసే..ప్లీనరీలు,విజయ గర్జనలు**
**సంస్థాగత బలం అంటూ 60 లక్షల..!**
**ఎన్నాళ్ల నుంచో డేంజర్ బెల్స్**
**‘కథ వేరే ఉంది’ అని సర్వేలు ఘోషించినా!**

హైదరాబాద్, తొలివెలుగు:

కొందరిని కొన్నిసార్లు మోసం చేయవచ్చు..కొందరిని అన్నిసార్లు మోసం చేయవచ్చు.. కానీ అందరినీ అన్నిసార్లు మోసం చేయలేమంటారు.టీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ మాటలు సరిగ్గా నప్పుతాయంటారు తరచూ ఆయన ప్రత్యర్థులు. పూటకో మాట..మాటల మధ్యలో ఓ సామెత.. ఏడేళ్లుగా చెప్పిందే చెప్పు.. కొన్నాళ్లకు చెప్పింది కూడాచెప్పలేదంటూజనాన్ని చెప్పు చేతల్లో పెట్టుకునేందుకుతీవ్రంగానే ప్రయత్నం చేస్తూ వస్తున్నారు కేసీఆర్.కానీ కాలం గడిచే కొద్ది జనం భ్రమల్లోనుంచిబయటపడుతున్నారు. కేసీఆర్ ఎక్కించిన మునగచెట్టు నుంచి కిందకు దూకేస్తున్నారు.మాట తప్పితే తల నరుక్కుంటానన్న ఆయనే,అసలు ఆ మాటే అనలేదని దబాయిస్తుండటంతో ఒక్కొక్కరుగా మేలుకుంటున్నారు. కట్ చేస్తే.. దేశంలోనే అసలు ప్రజాదరణలేని సీఎంగా కేసీఆర్ పతాకశీర్షికలకెక్కారు. కేసీఆర్ మాటలు కోటలు దాటుతాయి.చేతలు గడప కూడా దాటవు.”తెలంగాణ సైనాను మించి పోతుంది”..”కేంద్రంలో చక్రం తిప్పేది మనమే” అంటూ ఉదరగొట్టే మాటలతో గడుపుతున్న ముఖ్యమంత్రిగా ఆయనకు ఎప్పుడో బ్రాండ్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

హుజూరాబాద్,తొలివెలుగు:

హైదరాబాద్ వరదల్లో పదివేల సాయంపై ..భాగ్యలక్ష్మి ఆలయం సాక్షిగా తేల్చుకుందామని నాడు సవాల్. జీహెచ్ఎంసీ ఎన్నికల ఫలితాలేంటో చూశాం.తాజాగా దళితబంధు ఆపారనే అంశంపై యాదాద్రి సాక్షిగా తేల్చుకుందామని బండి పిలుపు.ఇక హుజూరాబాద్ ఫలితం ఎలా ఉంటుందో చూడాలి మరి. బీజేపీ లేఖ వల్లే దళిత బంధు ఆగిందని చెబుతున్న సీఎం కేసీఆర్ కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాల్ విసిరారు.తమ ఇలవేల్పు యాదాద్రి లక్ష్మి

**టీఆర్ఎస్ ఓడిపోతుందని అన్ని సర్వేల్లో తేలిపోవడంతో దళితులకు డబ్బులెందుకు దండగ అని..అకౌంట్లు ఫ్రీజ్ చేయించిన ఘనశాలి కేసీఆర్.మోసాలు చేయడంలో దిట్ట కేసీఆర్ అని అన్నారు బండి సంజయ్.ఎన్నికల కమిషన్ దళిత బంధును తాత్కాలికంగా ఆపేయమని అలా చెప్పగానే.. బీజేపీ వల్లే ఆగిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.**



**నువ్వో.. నేనో..**

## యాదాద్రిలో తేల్చుకుందాం!

నర్సింహస్వామి ఆలయం దగ్గరకు రమ్మన్నారు.టీఆర్ఎస్ వల్లే దళిత బంధు పథకం ఆగిపోయిందని నిరూపిస్తా..బీజేపీ వల్లే ఆగిపోయిందని సీఎం నిరూపిస్తారా..? ఒకవేళ నిరూపించలేకపోతేరాజీనామాచేస్తారా అని ఛాలెంజ్ చేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పతనం ఖాయమైందని హుజూరాబాద్ లో ఓడిపోతుందని తెలిసే కేసీఆర్ కొత్త డ్రామాలకు తెరదీశారని మండిపడ్డారు సంజయ్.ఎన్నికల తరువాత కేసీఆరే తన మనుషులతో కోర్టులో కేసు వేయించి దళిత

- దళిత బంధు బీజేపీ ఆపిందా?
- దమ్ముంటే నిరూపించు
- లేకపోతే రాజీనామా చెయ్..?
- టీఆర్ఎస్ వల్లే ఆగిందని నిరూపిస్తా
- కేసీఆర్ కు బండి సంజయ్ సవాల్..!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## 4కోట్లు..అక్కడికేనా?



నల్గొండ,తొలివెలుగు: కారులో నాలుగు కోట్ల రూపాయలను అక్రమంగా తరలిస్తున్నవారిని పోలీసులు అరెస్ట్ చేశారు.నల్గొండ జిల్లా చిట్యాలలో పోలీసులు తనిఖీలు చేస్తుండగా.. కారులో భారీ ఎత్తున నగదు లభ్యమైంది.మంగళవారం రాత్రి నిర్వహించిన ఈ తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్నరూ. 4కోట్లను పోలీసులు గుర్తించారు. హైదరాబాద్ నుంచి కొందరు వ్యక్తులు కారులో ఈ డబ్బును తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## డబుల్‌పై.. కీలక ఆదేశాలు



హైదరాబాద్,తొలివెలుగు: డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుపై హైకోర్టులో విచారణ జరిగింది.బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డి ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ చేపట్టింది.నిర్మాణం పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించడం లేదని,అంతే కాకుండా పూర్తయిన నిర్మాణాలు దెబ్బతిని ప్రజాధనం వృథా అవుతుందని కూడా పిటిషనర్ పేర్కొన్నారు.అయితే దీనిపై నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఎవరైనా సరే..వదలొద్దు



హైదరాబాద్,తొలివెలుగు: రాష్ట్రంలో గంజాయి అక్రమ సాగు, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. పోలీస్,ఎక్సైజ్ శాఖల అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో గంజాయి వినియోగం పెరుగుతోందని రిపోర్ట్స్ వస్తున్న నేపథ్యంలో కట్టడి చేయాలని చెప్పారు. పరిస్థితి మరింత తీవ్రతరం కాకముందే అప్రమత్తం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బాబు దీక్ష..



అమరావతి,తొలివెలుగు:

టీడీపీ కేంద్ర కార్యాలయం దగ్గర మరోసారి ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ నేతలు,పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గాయపడిన కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి వస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు.మరోవైపు ప్రభుత్వం, పోలీసుల తీరుకు నిరసనగా ప్రతిపక్ష నేత చంద్రబాబు దీక్షకు కూర్చోనున్నారు.36 గంటలపాటు ఈ దీక్ష చేపట్టనున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ప్రశ్నిస్తే భయమెందుకు?

హైదరాబాద్,తొలివెలుగు: వినాశకాలే విపరీత బుద్ధి అని సామెత. కేసీఆర్ ప్రభుత్వం తీరు ఇప్పుడు అచ్చం అలాగే తయారవుతోంది. పౌరులు ప్రశ్నిస్తే ఇప్పటికే తట్టుకోలేకపోతున్న ప్రభుత్వం.. రాష్ట్రంలో అసలు ప్రశ్నకే స్థానం లేకుండా చేసే కుట్రలు చేస్తోంది. సామాన్యుడి చేతిలో వజ్రాయుధంగా మారి,సర్కార్‌ను ముప్పుతిప్పలు పెడుతున్న సమాచార హక్కు చట్టాన్ని పాతరేసేందుకు కంకణం కట్టుకుంటోంది. రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కింద ఎలాంటి సమాచారం ఇవ్వాలన్నా ఇక తమ అనుమతి తప్పనిసరి అంటూ తేల్చి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## భట్టికి గులాబీ ప్రేమలేఖ

హైదరాబాద్,తొలివెలుగు: టీపీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి రాకతో బలపడుతున్నకాంగ్రెస్‌ను దెబ్బకొట్టేందుకు టీఆర్ఎస్ కొత్త ఎత్తుగడలు వేస్తోంది.రాజకీయాల్లో అత్యంత పాపులరైన డివైడ్ అండ్ రూల్ ఫార్ములాను ఆ పార్టీపైకి విసరుతోంది.మరీ ముఖ్యంగా సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్కకు టీఆర్ఎస్ నేతలు వరుసబెట్టి ప్రేమ లేఖలని పంపుతున్నారు.మల్లు టీఆర్ఎస్ మనిషి అనో లేదా.. ఎప్పటికైనా టీఆర్ఎస్ గూటికి చేరతారనో సంకేతం వచ్చేలా వ్యూహాలు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆఫ్ లైన్.. పేరెంట్స్ డైలమా!

హైదరాబాద్,తొలివెలుగు:ఆన్‌లైన్ క్లాసులను ఎత్తివేయాలని ప్రైవేట్ విద్యా సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి.ఇక నుంచి పిల్లలను బడులకు పంపించాలని తల్లిదండ్రులకు సందేశం పంపుతున్నాయి. ఇప్పటికే కొన్నిస్కూళ్లు ఆన్‌లైన్ క్లాసులను నిలిపివేయగా..నవంబర్ 1 నుంచి దాదాపు అన్ని పాఠశాలలు అవే దారిపట్టనున్నాయి. ఇకపై విద్యార్థులు కచ్చితంగా ప్రతిరోజూ బడికి వెళ్లాల్సిందే.దసరా పండగ ఉన్నందున ఇన్నాళ్లు ఆగామని..లేదంటే ఇప్పటికే ఆన్‌లైన్ క్లాసులను నిలిపివేసేవారమని యాజమాన్యాలు చెబుతున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల నిర్ణయం ఇప్పుడు తల్లిదండ్రులను కలవరపెడుతోంది.ఉన్నత పాఠశాల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఉద్రిక్తంగా ఏపీ బంద్

- ఏపీ వ్యాప్తంగా టీడీపీ నేతల అరెస్టులు
- అనేకమంది గృహనిర్బంధాలు





అమరావతి,తొలివెలుగు:

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి ఘటన ఏపీ వ్యాప్తంగా కాక రేపుతోంది.బంద్ నేపథ్యంలో ఎక్కడికక్కడే టీడీపీ నేతలను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.కీలక నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. అయినా కొందరు నేతలు పోలీసుల కన్నుగప్పి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేశారు.13 జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి.శ్రీకాకుళం నుంచి చిత్తూరు దాకా అరెస్టుల పర్వం కొనసాగింది. తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ,నరసింహ యాదవ్ ఇళ్ల దగ్గర పోలీసులు మోహరించారు.మైదుకూరులో టీటీడీ మాజీ ఛైర్మన్ పుట్టా సుధాకర్‌ను అరెస్ట్ చేశారు.ఎమ్మెల్సీ బీటెక్ రవి సహా పలువురు నేతలు గృహనిర్బంధంలో ఉన్నారు. కర్నూలు జిల్లా ఆదోనిలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు,మంత్రాలయం టీడీపీ ఇంఛార్జ్ తిక్కారెడ్డి, ఆలూరులో కోట్ల సుజాతమ్మ,కర్నూలులో సోమిశెట్టి వెంకటేశ్వర్లు,డోన్ లో కేఈ ప్రభాకర్,నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి,ఎమ్మెల్సీ ఫరూక్,బనగానపల్లెలో బీసీ జనార్దన్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు. గొల్లపూడిలో దేవినేని ఉమను పోలీసులు అరెస్ట్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## లోకేష్‌పై అట్రాసిటీ కేసు!



మంగళగిరి,తొలివెలుగు:టీడీపీ ఎమ్మెల్సీ నారా లోకేష్ సహా పలువురి నేతలపై కేసు నమోదైంది. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగిన సంగతి తెలిసిందే.దానికి సంబంధించి వివరాలు సేకరించేందుకు అక్కడకు వెళ్లిన సీఐపై దాడి చేశారని అభియోగంతో లోకేష్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీతో పాటు పలు సెక్షన్ల కింద కేసు పెట్టారు మంగళగిరి పోలీసులు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు www.tolivelugu.com



## గురుకులాలకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్,తొలివెలుగు: తెలంగాణలో గురుకులాలు తెరిచేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.గురుకులాలు తెరవద్దన్న గత ఆదేశాలను సవరించిన హైకోర్టు తీర్పు వెలువరించింది.ఇంటర్ పరీక్షల దృష్ట్యా గురుకులాల ప్రారంభానికి అనుమతివ్వాలని ప్రభుత్వం కోరగా హైకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.విద్యాసంస్థల్లో కోవిడ్ నియంత్రణకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్న ఏజీ ప్రసాద్ కోర్టుకు తెలిపారు.అయితే గురుకులాల్లో ప్రత్యక్ష, ఆన్‌లైన్ బోధనలనుచేపట్టాలని హైకోర్టు సూచించింది.

## అదే మోత..అదే బాదుడు

హైదరాబాద్,తొలివెలుగు: చమురు మార్కెటింగ్ కంపెనీలకు దయ లేకుండా పోయింది.పెట్రోల్,డీజిల్ ధరల మోత మోగుతోంది. దేశమంతా గగ్గోలు పెడుతున్నా..అవి తమ పని తాము చేసుకుంటూ పోతున్నాయి.రెండు రోజులుగా కాస్త స్థిరంగా ఉన్న ధరలు తాజాగా మళ్లీ ఎగిసాయి.లీటర్ పెట్రోల్,డీజిల్‌పై సగటున 35 పైసల చొప్పున పెంచేశాయి.తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 106.19కు పెరగగా..డీజిల్ ధర రూ.94.92కు చేరింది.ఇక ఆర్థిక రాజధాని ముంబైలో పెట్రోల్‌పై రేటు రూ. 112.11( రూ.0.34 పెంపు)కు చేరగా..37 పైసల పెంపుతో డీజిల్ ధర102.89 పలుకుతోంది.హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్‌పై 37 పైసలు,డీజిల్‌పై 38 పైసల చొప్పున పెరిగాయి.దీంతో నగరంలో పెట్రోల్ ధర రూ.110.46కు, డీజిల్ ధర రూ.103.56కు చేరాయి.

## గాంధీ ఆసుపత్రిలో ఫైర్

హైదరాబాద్,తొలివెలుగు:సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.దీంతో రోగులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.దట్టమైన పొగలు కమ్ముకోవడంతో రోగులు పరుగులు తీశారు.మొదటి అంతస్తులో విద్యుత్ ప్యానెల్ బోర్డు షార్ట్ సర్క్యూట్ కారణంగా 6 ఫ్లోర్ లలో ఉన్న ప్యానెల్ బోర్డుల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.అప్రమత్తమైన సిబ్బంది రోగులను బయటకు వెళ్లాల్సిందిగా సూచించడంతో,లేబర్ డిపార్ట్మెంట్ లో బాలింతలు పసి పిల్లల్నిఎత్తుకొని బయటకు పరుగులు తీశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తాజా స్కోర్ 14,623

ఢిల్లీ,తొలివెలుగు:ఇండియాలో కరోనా కేసుల సంఖ్య క్రమేణా తగ్గుతూ వస్తుంది.తాజాగా గడిచిన 24 గంటల్లో14,623 కొత్త కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.మరోవైపు గడిచిన 24 గంటల్లో197 మంది కరోనాతో మృతి చెందారు.అలాగే 19,446 మంది నిన్నఒక్క రోజే కోలుకున్నారు.ఇక తాజా గణాంకాల ప్రకారం..మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 3,41,08,996కు చేరింది.ఇక కరోనా నుంచి హొకోలుకున్నవారి సంఖ్య3,34,78,247కి చేరింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## స్త్రీలపై దాడి చేస్తారా..చూపిస్తా

విజయవాడ,తొలివెలుగు: టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి ఇంటిపై దాడి జరిగిన సంగతి తెలిసిందే.ఈ దాడిలో పట్టాభి ఇంట్లో ఉన్న సామాన్లు అన్నీ ధ్వంసం అయ్యాయి.ఈ నేపథ్యంలోనే పట్టాభి కుటుంబసభ్యులను వంగవీటి రాధా పరామర్శించారు.దాడికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నవంగవీటి రాధా,ఇళ్లపై దాడి చేయడంపట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇళ్లపైకి వచ్చి మహిళలపై దాడి చేసి,చిన్న పిల్లలను భయభ్రాంతులకు గురి చేయడం నీచమైన చర్య అని అన్నారు.ఇళ్లల్లో ఉన్నమహిళలపై దాడి చేసేంత హేయమైన చర్యలకు ముగింపు ఏంటో చూపిస్తానని అన్నారు.గుణదల అరాచకాలు ఎలా ముగింపు పలకాలో నాకు తెలుసు అని అన్నారు వంగవీటి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పట్టాభి క్షమాపణ చెప్పాలి

కడప,తొలివెలుగు:సీఎం జగన్‌పై పక్కా ప్లాన్‌తోనే కుట్ర జరుగు తోందన్నారు ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి.ఆ కుట్రలో భాగంగానే పట్టాభి చేత అనుచిత వ్యాఖ్యలు చేయించారని అనుమానం వ్యక్తం చేశారు.అసలు..చంద్రబాబు ఆకస్మికంగా ఏపీకి రావాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో టీడీపీ రాజకీయ ఉనికి కోల్పోయిందని..ఆపార్టీలో హుందాతనం కరువైందని ఆరోపించారు శ్రీకాంత్ రెడ్డి.పట్టాభి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో జగన్ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతున్నారని చెప్పారు.అదే చంద్రబాబు పబ్లిసిటీ కోసం దేనికైనా తెగిస్తారని విమర్శించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తాలిబన్ల పాలన గుర్తొస్తోంది!

కడప,తొలివెలుగు:వైసీపీ పాలన తాలిబన్ల పాలనను మించిపోయిందని ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి మండిపడ్డారు.రాష్ట్రం రావణ కాష్టం అయిందని,ఆటవిక పాలన సాగుతోందని విమర్శించారు. రాక్షస రాజ్యం,రౌడీల రాజ్యంగా తయారైందని ఆరోపించారు. ప్రజల ధన,మాన ప్రాణాలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.టీడీపీ కార్యాలయాలపై, నాయకులపై వైసీపీ శ్రేణులు దాడులు చేయడం అప్రజాస్వామ్యానికి,అరాచకానికి,రాజ్యహింసకు పరాకాష్ట అని అభివర్ణించారు.టీడీపీ ఆఫీసు పక్కనే ఉన్నా దాడులను అరికట్టలేని పోలీసు వ్యవస్థ..రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో శాంతిభద్రతలను ఎలా కాపాడుతుందని తులసిరెడ్డి ప్రశ్నించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## చెరువులో.. స్కూల్ బస్సు

శ్రీకాకుళం,తొలివెలుగు:శ్రీకాకుళం జిల్లాలో విషాదం నెలకొంది.ఎచ్చెర్ల మండలం బడివానిపేట సమీపంలోని చెరువులో ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు పడిపోయింది.ఈ ప్రమాదంలో ఓ విద్యార్థి చనిపోగా..నలుగురు పిల్లలకు గాయాలయ్యాయి.బస్సులో మొత్తం ఐదుగురు పిల్లలే ఉన్నారు.స్థానికులు వెంటనే స్పందించి విద్యార్థులను బయటకు తీశారు.గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఆయనకు 6.. ఈయనకు 9

**తెలంగాణ పాలిటిక్స్‌లో నెంబర్ గేమ్**

**అదృష్టసంఖ్యల చుట్టూ.. నేతల ఆశలు**

**కేసీఆర్ అదృష్ట సంఖ్య అదేనా..!**

**రేవంత్‌కు ఆ నెంబర్ బాగా కలిసొస్తుందా?**





హైదరాబాద్, తొలివెలుగు:

తెలంగాణ రాజకీయం మరోసారి సంఖ్యాశాస్త్రంచుట్టూ తిరగుతోంది. ముఖ్యంగా టీఆర్ఎస్, కాంగ్రెస్ ముఖ్య నేతలు ఏం చేసినా అందులో న్యూమరాలజీ కనిపిస్తోంది. గులాబీ బాస్ కేసీఆర్ అదృష్ట సంఖ్య 6 అని అందరికీ తెలుసు. ఆయన చేసే ప్రతి పనిలో అంతర్లీనంగా ఆ నెంబర్‌తో ముడిపడిన విషయమేందో ఉండి ఉంటుందని అందరూ చెబుతుంటారు. ముఖ్యంగా సభలు,ర్యాలీలు వంటివి ఈ నెంబర్ చుట్టే తిరుగుతుంటాయి. ఇక కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి విషయానికి వస్తే.. ఆయన లక్కీ నెంబర్ 9 అని అంటుంటారు.జులై 2న చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించడంతో ఆ సంఖ్య ఆయనకు కలిసొస్తుందన్న విషయాన్ని చాలా మంది గ్రహించారు.ఇక తన తొలి బహిరంగ సభను ఆగస్టు 9న ఇంద్రవెల్లిలో సభ నిర్వహించారు.అలా ఆయన ప్రతి విషయంలోనూ న్యూమరాలజీని అనుసరిస్తున్నారనే అభిప్రాయం బలపడుతోంది.అయితే ఇప్పుడు అటు కేసీఆర్,ఇటు రేవంత్ రెడ్డి మరోసారి అదే నెంబర్‌తో పొలిటికల్ గేమ్ ఆడుతున్నారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. వచ్చే నెలలో వరంగల్‌లో భారీ సభను నిర్వహించబోతోంది టీఆర్ఎస్. అయితే ఆ తేదీ నవంబర్ 15 కావడం, తేదీలోని సంఖ్యలను కలిపితే ఆరురావడం గమనార్హం. టీఆర్ఎస్ ఈ సభను ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తుండటంతో కేసీఆర్ అదృష్ట సంఖ్యను దృష్టిలో పెట్టుకుని నవంబర్ 15న నిర్వహిస్తున్నట్టుగా పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఇదే సమయంలో రేవంత్ రెడ్డి కూడా డిసెంబర్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ప్రాణం పోసిన “విలన్”



ముంబై,తొలివెలుగు: బాలీవుడ్ నటుడు సోనూసూద్ కరోనాఫస్ట్‌వేవ్ సమయంలో ఎంతో మంది పేద ప్రజలకు సహాయం చేసి రియల్ హీరో అనిపించుకున్నాడు.అలాగే సెకండ్ వేవ్ సమయంలో ఆక్సిజన్ అందించి ప్రాణదాతగా నిలిచాడు.ఈ నేపథ్యంలోనే సోనూసూద్ కు చాలా దగ్గర్ల ఆలయాలను కూడా కట్టించారు. తాజాగా ఖమ్మం జిల్లాకు చెందిన కంచెపోగు కృష్ణ, బిందు ప్రియలకు సోనూసూద్ అండగా నిలబడ్డారు.ఈ దంపతులకు ఓ బాబు పుట్టాడు. పుట్టుకతోనే గుండెల్లో ఆ బాబు కు సమస్య ఉంది. దీనిని గుర్తించిన వైద్యులు..ఆపరేషన్ చేసేందుకు రూ.ఆరు లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు.నిజానికి కృష్ణకు అంత ఆర్థిక స్థోమత లేదు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నోట్లరద్దా..బిచ్చగాడి ఆక్రందన



చెన్నై,తొలివెలుగు: పెద్ద నోట్ల రద్దు జరిగి దాదాపు నాలుగేళ్లు అవుతున్నా..ఇంకా దాని సమస్యలు తెరపైకి వస్తూనే ఉన్నాయి. ప్రభుత్వంహొపెద్ద నోట్లను రద్దు చేసిందన్న విషయం తెలియనివారు దేశంలో ఇంకాచాలా మందే ఉన్నారు.తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా చిన్నగౌండనూర్ గ్రామంలో చిన్నకన్ను అనే ఓ వృద్ధ దివ్యాంగుడికి అదే సమస్య వచ్చింది.చిన్నతనంనుంచే దృష్టిలోపం ఉన్నచిన్నకన్ను.. యాచిస్తూ జీవినం సాగిస్తున్నాడు.అలా కొద్ది కొద్దిగా కూడబెట్టి రూ.65,000 వరకు జమ చేశాడు.ఈ క్రమంలో ఆదివారం వాటిని ఏదో అవసరంకోసం బయటకు తీసిన చిన్నకన్నుకు ఆ నోట్లు చెల్లవన్న విషయం తెలిసింది.దీంతో ఏంచేయాలో తెలియక కన్నీరుమున్నీరుగా విలపించాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆర్యన్‌కు మళ్లీ షాక్



ముంబై,తొలివెలుగు: క్రూయిజ్ షిప్ డ్రగ్స్ పార్టీ కేసులో పట్టుబడిన షారూఖ్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్‌ను కష్టాలు వెంటాడుతున్నాయి.బెయిల్ కోసం ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నఆర్యన్ ఖాన్‌కు చుక్కెదురైంది.ముంబైకి చెందిన ప్రత్యేక ఎన్డీపీఎస్ కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.ఆర్యన్ ఖాన్‌తో పాటు మరో ఇద్దరు వేసిన బెయిల్ పిటిషన్లను కూడా కోర్టు తిరస్కరించింది.దీంతో షారూఖ్ కుటుంబం తీవ్ర బాధలో మునిగిపోయింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సూసైడ్ బాంబర్లకు పెన్షన్లు

కాబూల్, తొలివెలుగు:

హింసించడం,హింసను ప్రేరేపించడమే గొప్ప పనిగా భావిస్తున్నారు తాలిబన్లు.ఎంత మందిని చంపితే అంతటి వీరులు అని తమ సైనికులను ఉద్బోధిస్తున్నారు. అమెరికా, ఆఫ్ఘాన్ దళాలపై ఆత్మహుతి దాడులకు పాల్పడినవారిని కీర్తించుకుంటున్నారు.సూసైడ్ బాంబర్లపై తాజాగా అఫ్ఘనిస్థాన్ హోంమంత్రి సిరాజుద్దీన్ హక్కానీ ప్రశంసల వర్షం కురిపించారు.వారి త్యాగాలు మరువలేనివని,వారు అమరవీరులు అని ఆకాశాని కెత్తారు. ఆఫ్ఘనిస్థాన్, ఇస్లాంకు హీరోలు అంటూ అభివర్ణించారు. ఆత్మహుతి దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి మరణించినవారి కుటుంబాలకు ఆర్థికసాయం కూడా చేస్తామని ప్రకటించారు.వారి కుటుంబాలను ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.అఫ్ఘాన్ రాజధాని కాబుల్‌లో ఆత్మహుతి దళాల సంస్మరణ సభను నిర్వహించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఛానల్స్‌పై సమంత కేసు!



హైదరాబాద్,తొలివెలుగు: ఇటీవల నాగ చైతన్యతో హీరోయిన్ సమంత విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించటం మీడియాలో బ్యానర్ వార్తగా నిలిచింది.అప్పటి నుంచి కూడా సమంత పై విపరితమైన ట్రోల్స్ జరిగాయి.సమంత చైతూ విడిపోటానికి కారణాలు ఇవే అంటూ రకరకాలుగా కొన్నియూట్యూబ్ చానెల్స్ వార్తలను పోస్ట్ చేశాయి.ఇక ఇదే విషయమై సమంత కోర్టుకు ఎక్కింది.సోషల్ మీడియాలో తన పరువుకు నష్టం వాటిల్లే విధంగా వార్తలు ప్రసారం చేసిన మూడు యూట్యూబ్ ఛానల్స్ పై కూకట్ పల్లి కోర్టులో పరువు నష్టం దావా వేసింది.సుమన్ టివి,తెలుగు పాపులర్ టీవీ,టాప్ తెలుగు టీవీతో పాటు వెంకట్రావు అనే అడ్వకేట్‌పై పిటిషన్ దాఖలు చేసింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# మోసానికి మారుపేరు కేసీఆర్

**లక్షల కోట్ల అవినీతిపై పోరాటం**

**కుటుంబ పాలన అంతమే లక్ష్యం**

**షర్మిల పాదయాత్ర షురూ**

**నాన్నబాటలో.. అక్కడి నుంచే!**

**సమన్వయానికి 26 కమిటీలు**




చేవెళ్ల,తొలివెలుగు:

కేసీఆర్ కుటుంబ పాలన అంతమే తమ లక్ష్యమన్నారు వైటీపీ అధ్యక్షురాలు షర్మిల.ఆమె చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర ప్రారంభమైంది.చేవెళ్ల నుంచి యాత్రను స్టార్ట్ చేశారామె.2003లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇక్కడి నుంచే యాత్ర చేపట్టారు.2012లో ఉమ్మడి రాష్ట్రంలో షర్మిల కూడా పాద యాత్ర నిర్వహించారు. తాజాగా మరోమారు యాత్రకు శ్రీకారం చుట్టారు.ప్రారంభోత్సవం సందర్భంగా ప్రసంగించిన షర్మిల.. టీఆర్ఎస్ సహా ఇతర పార్టీలపై విరుచుకుపడ్డారు.“ప్రజల పేరుతో లక్షల కోట్ల అప్పులు చేసి సొంత జేబులు నింపుకుంటున్నకేసీఆర్ అవినీతి పాలనను పాతి పెట్టడానికే ఈ యాత్ర.నిరుద్యోగుల ఆశలు చంపేస్తూవారిని ఆత్మ హత్యలు చేసుకునేలా చేస్తున్న కేసీఆర్ దౌర్భాగ్య పాలనను సమాప్తం చేయడానికే ఈ యాత్ర. కులం,మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని గంగలో కలిపేందుకే ఈ యాత్ర. టీఆర్ఎస్ కు అమ్ముడుపోయిన కాంగ్రెస్ పార్టీని చీల్చి చెండాడడానికే ఈ యాత్ర”అంటూ అన్ని పార్టీలను టార్గెట్ చేస్తూ విమర్శలు చేశారు షర్మిల. ఇక “నక్కలు ఎరుగని బొక్కలు లేవు..నాగులు ఎరుగని పుట్టలు లేవు..కేసీఆర్ మోసం చేయని వర్గం లేదు” అంటూ సెటైర్లు వేశారు.ఈ ఏడేళ్లలో ప్రతీ వర్గాన్ని కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. దేశంలోనే అధ్వాన్నమైన ముఖ్య మంత్రి ఎవరు అంటే కేసీఆర్ అని తాజాగా సర్వేలో తేలిందని చెప్పారు షర్మిల.అంతగా ఆయన ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారని విమర్శించారు. ఇదే సభలో ప్రసంగించారు షర్మిల తల్లి విజయలక్ష్మి. చేవెళ్లతో తమకు విడదీయరాని అనుబంధం ఉందని చెప్పారు. అక్కడి నుంచే ప్రతీ సంక్షేమం పురుడు పోసుకుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర

**పూర్తి కథనం..** https://tolivelugu.com/